మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 93474 45050

రంగా రెడ్డి సంపుటి : 12 సంచిక :349 ఎడిటర్: గొడిశాల సోమయ్య గురువారం 09-05-2024 పేజీలు :4 వెల : 2రూ

## వచ్చే పదేళ్లు రేవంతే సీఎం.



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్: వచ్చే పదేళ్లు తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డేఉంటారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. మీట్ ది ప్రెస్‌లో కోమటిరెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. జూన్ 5 న 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోకి వస్తారన్నారు. బీఆర్ఎస్ దుకాణం ఖాళీ అవుతుందన్నారు. బీఆర్ఎస్ నుంచి నామినేషన్ వేసిన ఆరుగురు ఎంపీ అభ్యర్థులు కాంగ్రెస్‌లోకి వస్తామని తనను సంప్రదించారన్నారు. డీ లిమిటేషన్ తర్వాత తెలంగాణలో 154 సీట్లు అవుతాయన్నారు. 154 సీట్లలో 125 సీట్లు కాంగ్రెస్ గెలుస్తుందని కోమటిరెడ్డి తెలిపారు. కవితను చూస్తే చాలా నవ్వొస్తోందని అన్నారు.

## తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం :

**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్ : ఇటీవల కురిసిన అకాల వర్షాలకు రైతులు ఆందోళన చెందవద్దని, తడిసిన ధాన్యాన్నిమద్దతు ధరకు ప్రభుత్వం కొనుగులో చేస్తుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. కిసాన్ మోర్చా సమావేశంలో పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ.. రైతులెవరు అధైర్య పడవద్దన్నారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇక నుంచి పంటలకు ప్రభుత్వమే బీమా ప్రీమియం చెల్లిస్తుందని స్పష్టం చేశారు. రాబోయే బడ్జెట్ సమావేశం తర్వాత రైతు భరోసా కింద రూ. 15 వేలు ఇస్తామని పేర్కొన్నారు. అలాగే



పంద్రాగస్టు లోపు రుణ మాఫీ చేస్తామని చెప్పారు.




**నమస్తే హైదరాబాద్ :** లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిజామాబాద్ ఆర్మూర్‌లో పర్యటించిన సీఎం ప్రశ్నించారాయన.ఆగస్ట 15 నాటికి రైతు రుణమాఫి చెస్తానని ప్రకటించారు రెవంత. రాజినామాతో సిద్ధంగా ఉండాలని హరీశ్‌ను కోరారాయన.

## వరంగల్ ఎన్నికల ప్రచార ర్యాలీలో అనుహ్యా ఘటన..

**నమస్తే హైదరాబాద్ :** లోక్‌సభ ఎన్నికల ప్రచారాన్ని మరింత ఉధృతం చేశారు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఒకేరోజు సుడిగాలి పర్యటన చేశారు. వరంగల్ జిల్లాలో భారీ రోడ్‌షో నిర్వహించారు. వికసిత్ భారత్ బీజేపీతోనే సాధ్యమన్నారు. మూడోసారి బీజేపీ అధికారం లోకి రాగానే మరిన్ని



అభివృద్ధి కార్యక్రమాలను ప్రకటిస్తామన్నారు.అయితే ఎన్నికల కార్యక్రమాలతో బిజీగా గడిపే ప్రధాని నరేంద్ర మోదీ.. ఓ చిన్నారితో కాసేపు సరదాగా గడిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ఎన్నికల సభ పూర్తి చేసుకుని రోడ్డు మార్గాన వరంగల్ పరిధిలోని మామునూరులో నిర్వహించే బీజేపీ ఎన్నికల ప్రచార సభలో పాల్గొనేందుకు ప్రధాని మోదీ బయలుదేరారు. మార్గమధ్యలో దారికి ఇరువైపు పెద్ద ఎత్తున స్థానిక ప్రజలు నిలబడి ఘన స్వాగతం పలికారు. ఈ క్రమంలో లక్ష్మీపురం గ్రామానికి రాగానే, ఓ తల్లి చంటి పిల్లాడిని ఎత్తుకుని మోదీకి అభివాదం చేస్తూ కనిపించింది.ఆమెను గమనించిన ప్రధాని మోదీ తన కాన్వాయ్‌ను ఆపి, ఆమె దగ్గరకు వెళ్ళి, పిల్లాడిని తన చేతుల్లోకి తీసుకున్నారు. ఆ పిల్లాడిని ఎత్తుకుని లాలిస్తూ, ఆడుతూ కన్పించారు. ఈ వీడియోను నరేంద్ర మోదీ స్వయంగా తమ ట్విటర్ ఎక్స్ ఖాతాలో షేర్ చేశారు. ఈ వీడియోను తన వాట్సప్ ఛానల్‌లో షేర్ చేస్తూ.. "వరంగల్ లో ప్రచార ర్యాలీకు వెళుతుండగా లక్ష్మీపురం గ్రామంలో నా యువ మిత్రుడిని కలిశాను..!" అని రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## కడియం శ్రీహరి నకిలీ దళితుడు



**నమస్తే హైదరాబాద్ :** హనుమకొండ, మే 08: ఇటీవల బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య నిప్పులు చెరిగారు. బుధవారం హనుమకొండలో తాడికొండ రాజయ్య మాట్లాడుతూ.. కడియం శ్రీహరి నకిలీ దళితుడని ఆరోపించారు.అలాగే ఆయన కుమార్తె కడియం కావ్య నకిలీ మతస్థురాలన్నారు. శ్రీహరిపై కాంగ్రెస్ పార్టీలోని ఎమ్మెల్యేలంతా ఆగ్రహంతో ఉన్నారన్నారు. శ్రీహరిని ఓన్ చేసుకునేందుకు ఆ పార్టీలో ఎవరు ముందుకు రావడం లేదని చెప్పారు. అలాగే కడియం శ్రీహరిపై కాంగ్రెస్ కార్యకర్తలు ఆగ్రహంతో రగిలిపోతున్నారని చెప్పారు. ఈ నాలుగు నెలల్లో నాలుగు లక్షల మందికి కల్యాణ లక్ష్మీ పథకం వర్తింప చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని తాటికొండ రాజయ్య డిమాండ్ చేశారు.ఇటీవల 2లో

## త్వరలోనే బీఆర్ఎస్ పార్టీ ఖాళీ

**నమస్తే హైదరాబాద్ :** పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైంది. ఆ తర్వాత ఆ పార్టీకి చెందిన పలువురు సిట్టింగ్ ఎంపీలు, ఎమ్మెల్యేలు అధికార కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యారు. మరికొందరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలూ కాంగ్రెస్ పార్టీతో టచ్‌లో ఉన్నట్లు వార్తలు వచ్చాయి. 20 మందికి పైగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు ఆ పార్టీ నేతలు పలు సందర్భాల్లో కామెంట్స్ చేశారు.తాజాగా.. రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కీలక కామెంట్స్ చేశారు. 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు చెప్పారు. అందుకు డేట్ కూడా ఫిక్స్ అయిందిన్నారు. పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన తర్వాత బీఆర్ఎస్ దుకాణం ఖాళీ





అవుతుందన్నారు. జూన్ 4న పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు వెల్లడి కానుండగా.. జూన్ 5న 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హస్తం గూటికి చేరనున్నట్లు 2లో

## రేవంత్, కేసీఆర్‌లకు ఆస్కార్ ఇవ్వొచ్చు..



**నమస్తే హైదరాబాద్ :** సీఎం రేవంత్‌పై కేంద్ర మంత్రి, బీజేపీ తెలంగాణ రాష్ట్రాధ్యక్షుడు కిషన్ రెడ్డి విరుచుకపడ్డారు. అబద్ధాలు చెప్పడంలో రేవంత్, %ఖజ=%కి ఆస్కార్ అవార్డు ఇవ్వొచ్చంటూ మండిపడ్డారు. రిజర్వేషన్లపై కాంగ్రెస్, రేవంత్ రెడ్డి పదేపదే పచ్చి అబద్దాలు చెబుతున్నారని ఆరోపించారు. అబద్దాలతో బీజేపీని ఇరకాటంలో పెట్టాలని చూస్తున్నారని అన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా సీఎం మాట్లాడుతుండటం సరికాదన్నారు. అయితే రిజర్వేషన్ల విషయంలో ప్రజలు కాంగ్రెస్ నేతల మాటలు నమ్మడం లేదన్నారు. బీజేపీని గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. తెలంగాణలో బీజేపీకి మెజార్టీ స్థానాలు ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. బీజేపీకి ప్రజా మద్ధతు పెరుగుతుండటంతో సీఎం రేవంత్‌కు అసహనం పెరిగిపోయిందన్నారు. రాష్ట్రానికి కేంద్రం ఏం ఇచ్చిందో చర్చకు సిద్ధమా? అంటూ సవాల్ విసిరిచారు. కేంద్రం రాష్ట్రానికి ఇచ్చిన రూ.9 లక్షల కోట్లు గాడిద గుడ్డులా కనిపిస్తున్నాయా? అంటూ ప్రశ్నించారు. రేవంత్ గాడిద గుడ్డు రైతుల నెత్తిన పెట్టారంటూ మండిపడ్డారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో బిగ్ ట్విస్ట్..



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, మే 08: ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఎస్ఐబి మాజీ చీఫ్ ప్రభాకర్ రావు తొలిసారి ఈ కేసుపై స్పందించారు. తన వాదనలను అఫిడవిట్ ద్వారా వివరించారు ప్రభాకర్ రావు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రభాకర్ రావుకు రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేసే అంశంపై కోర్టులో వాదనలు జరిగాయి. ఈ సందర్భంగా అఫిడవిట్ ద్వారా తన వివరణ ఇచ్చారు ప్రభాకర్ రావుతాను ఉన్నతాధికారుల పర్యవేక్షణలో పనిచేస్తానని అన్నారు. అప్పటి డీజీపీలు, 2లో

# కడియం శ్రీహరి నకిలీ దళితుడు

జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో స్టేషన్ ఘనాపూర్ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా కడియం శ్రీహరి గెలుపొందారు. అనంతరం ఆయనతోపాటు ఆయన కుమార్తె కడియం కావ్య కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే వరంగల్ ఎంపీ అభ్యర్థిగా కడియం కావ్య పేరును బీఆర్ఎస్ పార్టీ ఖరారు చేసింది.అయితే తాను ఎన్నికల బరిలో దిగనంటూ.. కారు పార్టీ అధినేత కేసీఆర్‌కు లేఖ రాసింది. ఆ క్రమంలో తాను ఎందుకు ఎన్నికల బరిలో నిలవడం లేదో కారణాలు సైతం ఆ లేఖలో పొందు పరిచింది. అనంతరం కడియం శ్రీహరి, కడియం కావ్య ఇద్దరు కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో వరంగల్ లోక్ సభ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కడియం కావ్య పేరు ఆ పార్టీ అధిష్టానం ఖరారు చేసింది. ఇటువంటి పరిస్థితుల్లో కడియం శ్రీహరిపై బీఆర్ఎస్ పార్టీ నేతలు మండిపడుతున్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో బిగ్ ట్విస్ట్..

ఇంటెలిజెన్స్ చీఫ్‌ల పర్యవేక్షణలో పనిచేశానని ప్రభాకర్‌రావు చెప్పారు. తనపై ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల సమీక్ష ఉంటుందన్నారు. తాను ఎలాంటా తప్పుడు పనులకు పాల్పడలేదని ప్రభాకర్‌రావు వివరించారు. కారణం లేకుం డానే తనను నల్గొండ నుంచి బదిలీ చేశారని పేర్కొన్నారు. చాలా రోజులు పోస్టింగ్ ఇవ్వకుండా పక్కన పెట్టారని ప్రభాకర్‌రావు పేర్కొన్నారు. కేసీఆర్ కులం, తన కులం ఒక్కటే అయినందునే.. తనను నిందిస్తున్నారని అఫిడవిట్‌లో పేర్కొన్నారు. తాను ప్రస్తుతానికి క్యాన్సర్ చికిత్స కోసం అమెరికాకు వచ్చానని. క్యాన్సర్ చికిత్స పూర్తయిన తరువాత ఇండియాకు వస్తానని కోర్టుకు తెలిపారు ప్రభాకర్ రావు.

# త్వరలోనే బీఆర్ఎస్ పార్టీ ఖాళీ

కోమటిరెడ్డి సంచలన కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్ నుంచి ప్రస్తుతం ఎంపీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న ఆరుగురు నామినేషన్ కంటే ముందు తనను సంప్రదించారని మరో బాంబ్ పేల్చారు.కాంగ్రెస్‌లో ఏక్‌నాథ్ షిందేలు ఎవరూ లేరని.. మరో పదేళ్ల పాటు రేవంత్ రెడ్డే ముఖ్యమంత్రిగా కొనసాగుతారని చెప్పారు. త్వరలో నియోజకవర్గాల డీలిమిటేషన్ ఉంటుందని.. తెలంగాణ అసెంబ్లీ సీట్ల సంఖ్య 154కు పెరుగుతుందని చెప్పారు. డీలిమిటేషన్ తర్వాత 154 సీట్లలో కాంగ్రెస్ పార్టీ 125 సీట్లు గెలుచుకుంటుందని జోష్యం చెప్పారు. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అరెస్టు కావటంపైనా కోమటిరెడ్డి స్పందించారు. ఆమె తెలంగాణ పరువు తీస్తున్నారని ఫైరయ్యారు.

## బీజేపీ ఎంపీ గా ఈటెల రాజేందర్ ను గెలిపిద్దాం

# కమలం పువ్వు గుర్తుకు ఓటు వేద్దాం...



కూకట్ పల్లి (నమస్తే హైదరాబాదు): బుధవారం కూకట్ పల్లి నియోజకవర్గంలోని బాలానగర్ డివిజన్ ఫిరోజ్ గూడ లో మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ఎన్నికల్లో భాగంగా నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పాల్గొన్నారు. ఫిరోజ్ గూడ లోని అన్ని కాలనీల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ%ౌ% మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలో అన్ని చోట్ల ఈటల రాజేందర్ ప్రజల నుండి మద్దతు లభిస్తుందని అన్నారు. ప్రజల స్పందన చూసి ఓర్వలేకనే ఈటల రాజేందర్ తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసిన మల్కాజిగిరి పార్లమెంట్ ఎంపీగా ఈటల రాజేందర్ గెలుపు ఖాయమని అన్నారు. బ్యాలెట్ పేపర్ లో క్రమసంఖ్య 02 కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం టీమ్ -8 ట్రస్ట్ ఫతేనగర్ వారి ఆధ్వర్యంలో ఫిరోజ్ గూడ శివాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, డివిజన్ నాయకులు, శక్తి కేంద్ర ఇంచార్జీలు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యుడు డబ్బులు పెట్టి ప్లాట్ కొంటే ..బడా బాబులు ఇల్లు కట్టుకుంటున్నారు...



ఘట్కేసర్ (నమస్తే హైదరాబాద్)మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధి లో,గత 17 సంవత్సరాల క్రితం 500 గజాల స్థలం, సర్వేనెంబర్ 489, 585, 593, 595, 596, 597 లో స్థలాన్ని కొని 2004లో, మా పేరున రిజిస్ట్రేషన్ చేసుకున్నామనీ భాది తులుతెలిపారు. కానీ ఆ స్థలానికి అధిక రేటు వచ్చేసరికి కొంతమంది బడాబాబులు, ఆ స్థలానికి సంబంధం లేకున్నా ఆ ప్లాట్ మాదే అని, ఇల్లు కట్టడం మొదలుపెట్టారనీ ఆ స్థలానికి సంబంధించిన, అసలు పత్రాలు తీసుకెళ్లి చూపించి ప్రశ్నిస్తే, మా పై దాడులకు దిగుతున్నారని, బాధితులు వాపోయారు. మున్సిపల్ అధికారులకు తో విన్నవించుకుంటే, వారు వెళ్లి వారిని ఇల్లు కట్టడం ఆపమని అంటే, వారు మున్సిపల్ అధికారులను కూడా భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, ఆ స్థలం గురించి కోర్టుకు ఆఫీల్ చేశాం, కోర్టులో కేసు నడుస్తున్న కూడా, కోర్టును కూడా దిక్కరించి ఇల్లు కట్టడం మొదలుపెట్టారు. ఆ స్థలానికి సంబంధించిన అసలు పేపర్లు విలేకరుల సమావేశం నిర్వహించి పేపర్లు చూపెట్టామని తెలిపారు. దయచేసి మా స్థలాన్ని, మాకు తిరిగి ఇప్పించి న్యాయం చేయగలరని విలేకర్ల సమక్షంలో అధికారులను కోరారు.

# పట్నం సునీత మహేందర్ రెడ్డి నీ భారీ మెజారిటీతో గెలిపించాలి

- నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్
- ఆడ బిడ్డగా మన ముందుకు వచ్చిన సునీతమ్మ ను ఆశీర్వదించి పార్లమెంటుకు పంపాలి
- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.



కూకట్ పల్లి ( నమస్తే హైదరాబాద్): కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్, బేగంపేట డివిజన్ ల లోని పలు కాలనీల్లో పార్లమెంట్ ఎన్నికల ఇంటింటి ప్రచారం నిర్వహించిన మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి, కేంద్ర మాజీ మంత్రివర్యులు సర్వే సత్యనారాయణ, నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ గత పదిహేను ఏళ్లుగా ప్రజలకు సేవ చేస్తూ రాజకీయాల్లో ఉన్న పట్నం సునీత మహేందర్ రెడ్డి ఒక్క అవకాశం ఇచ్చి గెలిపిస్తే నియోజకవర్గానికి ప్రత్యేక నిధులు తీసుకువచ్చి మరింత అభివృద్ధి చేస్తారని అన్నారు. ఈ సందర్భంగా డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఆడబిడ్డగా మన ముందుకు వచ్చిన సునీతమ్మను ఆశీర్వదించి పార్లమెంటుకు పంపాలని, మల్కాజ్ గిరి అభివృద్ధి, సంక్షేమ పథకాల కోసం ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పుష్ప రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, డివిజన్ అధ్యక్షులు కుక్కల రమేష్, మహిళా డివిజన్ అధ్యక్షురాలు రాధా, సీనియర్ నాయకులు రమేష్, టోచర్, భరత్, అరుణ్, బాలకృష్ణ, నర్సింగ్ రావు, పర్వేజ్, జిబ్రన్, సుధాకర్, షేక్ గౌస్, విశాల్, చిటుకోరి కృష్ణ, అబ్దుల్ బాకీ, మహేందర్, అనిల్, శేఖర్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రచారంలో దూసుకెళ్తున్న బి ఎస్ పి పార్టీ అభ్యర్థి పంజా కల్పన

## ఏనుగు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఇంటింటి ప్రచారం



దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్) దేవరుప్పుల మండలం కామారెడ్డి గూడెం స్టేజి వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మరియు షేక్ బందగి స్థూపానికి పూలమాలవేసి నివాళులర్పించిన వరంగల్ పార్లమెంట్ బి ఎస్ పి పార్టీ అభ్యర్థి పంజా కల్పన అనంతరం ప్రధాన చౌరస్తాలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఏనుగు గుర్తుకు ఓటేసి తనని గెలిపించాలని ఓటర్లను కోరారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ దొంగ హామీల తో అధికారంలోకి వచ్చిందని ఇచ్చిన ఆరు గ్యారెంటీలు కూడా ఒకటి కూడా అమలు కాలేదని మళ్లీ కాంగ్రెస్ కు కడియం కావ్యకు ఓటు వేస్తే పేద ప్రజల భవిష్యత్తు ఆగమయితుందని అన్నారు .వరంగల్ పార్లమెంట్ బిజెపి పార్టీ అభ్యర్థి ఆరూరి రమేష్ అధికారం రావడానికి ఎంతవరకైనా దిగజారి రాజకీయాలు చేస్తారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ సుధీర్ కుమార్ కు ఓటు వేస్తే అభివృద్ధి జరుగుతదా అని విమర్శించారు. పేద ప్రజల బాధలు తెలుసుకున్న పార్టీ ఉన్నదంటే అది బి.ఎస్.పి పార్టీ మాత్రమే అన్నారు. మీ ఇంటి ఆడబిడ్డను మీ తోడుగా నేనుంటాను ఒక్కసారి నాకు అవకాశం ఇవ్వండి మీ అమూల్యమైన ఓటు బి ఎస్ పి ఏనుగు గుర్తు పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు, ఈ కార్యక్రమంలోని. బి ఎస్ పి పార్టీ మండల అధ్యక్షుడు గణేష్ . నియోజవర్గ కోశాధికారి ప్రసాద్ .బి ఎస్ పి పార్టీ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వయంభు శ్రీ శ్వేతార్కమూల గణపతి స్వామివారి 26వ వసంతోత్సవాలు




నమస్తే హైదరాబాద్ (హనుమకొండ ప్రతినిధి)కాజీపేట మండలంలోని విష్ణుపురంలో కొలువై ఉన్న ఆసియా ఖండంలోనే ఎక్కడ లేని దేవాలయంలో మే 10వ తేదీ 2024 నుండి మే14 వరకు అనగా ఐదు రోజులు స్వయంభు శ్రీ శ్వేతార్కమూల గణపతి స్వామివారి 26వ వసంతోత్సవ కళ్యాణోత్సవాలు శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి6, మధుసూదనానంద సరస్వతి స్వామి వారి ఆశీస్సులతో అనంతానంద గురుదేవుల (అయినవోలు అనంత మల్లయ్య శర్మ సిద్ధాంతి) ఆశీస్సులతో దేవాలయ వ్యవస్థాపక చైర్మన్ ఐనవోలు వెంకటేశ్వర శర్మ నిర్వహణలో ఘనంగా జరుగుచున్నవి. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో అయినవోలు రాధాకృష్ణ శర్మ సిద్ధాంతి దేవాలయ వేదిక కార్యక్రమ నిర్వాహకులు మాట్లాడుతూ 5 రోజులపాటు విశేష అభిషేక పూజ హోమ సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నట్లు తెలిపారు. దేవాలయంలో ఐదు రోజులపాటు జరుపబడేటువంటి మహారాజు దర్బారు సేవ భక్తులను విశేషంగా ఆకర్షించునున్నది. వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు స్వామివారి దర్శన నిమిత్తమై విచ్చేస్తున్న సందర్భంగా ప్రతిరోజు భక్తులకు దేవాలయంలో అన్నదానం మరియు భక్తుల సౌకర్యార్థం స్వామి పూజలో పాల్గొనే విధంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు

# వరంగల్లో గెలిచేది బిఆర్ఎస్ పార్టీనే

## ముఖ్యమంత్రి రేవంత్ పై మండిపడ్డ మాజీ మంత్రి ఎర్రబెల్లి



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) వరంగల్ పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సుధీర్ కుమార్ గెలుపు కోసం దేవరుప్పుల మండలంలోని నీర్మాల గ్రామంలోని ఇంటింటి ప్రచారం చేసిన ఎమ్మెల్సీ మధుసూదన చారి , మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక మోసగాడు దొంగ హామీలతో మోసం చేసిన రేవంత్ రెడ్డి, కడియం శ్రీహరి ఒక దొంగ ఆయనకు బీఆర్ఎస్ పార్టీ బిక్ష పెట్టింది గుర్తుపెట్టుకోవాలన్నారు నీర్మాల గ్రామంలో ఏర్పాటుచేసిన స్క్రీన్ పై రేవంత్ రెడ్డి బండారం బయటపెడుతున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి.కాంగ్రెస్ పార్టీ రుణమాఫీ చేస్తానని చేయలేదు. వరిపంట గిట్టుబాటు ధర ఇస్తానని చెప్పి ఇవ్వలేదు. ఎకరానికి 15 వేల రూపాయలు ఇస్తానని చెప్పి ఇవ్వలేదు. కళ్యాణ లక్ష్మి, తులం బంగారం ఆడబిడ్డలకు ఇస్తానని ఇవ్వలేదు. ప్రతినెల మహిళలకు మొదటి తారీకు నాడు 2500 ఇస్తానని చెప్పి ఇవ్వలేదు. విద్యార్థులకు నిరుద్యోగ భృతి 4000 రూపాయలు అని చెప్పి ఇవ్వలేదు. దొంగ హామీలతో మోసపూరిత మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీనీ బొందపెట్టడం ఖాయమని అన్నారు. రేవంత్ రెడ్డి ఎన్ని కుట్రలు చేసినా వరంగల్ లో గెలిచేది బి ఆర్ఎస్ పార్టీ మాత్రమే అని గుర్తు పెట్టుకోవాలని ప్రజలకు సూచించారు. పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి చేసింది దయన్న అని గుర్తుపెట్టుకోవాలని కొనియాడారు. బిజెపి పార్టీ ఆరూరి రమేష్ పైసలకు అమ్ముడుపోయి బిజెపి పార్టీలో చేరారని అన్నారు. మీ అమూల్యమైన ఓటు వరంగల్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సుధీర్ కుమార్ కు ఓటు వేసి మెజార్టీతో గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ,ఇతరులు పాల్గొన్నారు

# పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధిచెప్పాలి

## బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య





నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి మే 8:కాంగ్రెస్ అంటేనే మోసం అని, ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ తుంగతుర్తి మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ తుంగతుర్తి మండల పార్టీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని వెంపటి గ్రామంలో ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపు కోరుతూ స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా సీతయ్య మాట్లాడుతూ... అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆచరణ సాధ్యం కాని హామీల అసత్య ప్రచారంతో గద్దెనెక్కి ప్రజలను నిండా ముంచిందని పేర్కొన్నారు. మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంటు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా పార్టీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రాన్ని అభివృద్ధిలో, సంక్షేమంలో దేశంలోనే మొదటి స్థానంలో నిలిపారని తెలిపారు. 24 గంటల కరెంట్, రైతుల సంక్షేమం, సాగు, తాగు నీటి ఇబ్బందులు లేకుండా, గ్రామాల్లో ప్రజలకు కావాల్సిన సదుపాయాల కల్పన, కుల వృత్తులకు ఆదరణ కల్పించారని చెప్పారు. కానీ వాటన్నింటినీ కాంగ్రెస్ గాలికి వదిలేసినట్లు ఆరోపించారు. రైతు బంధు పూర్తిగా వేయలేదని, రుణ మాఫీ కోసం అనేక రకాలుగా సీఎం రేవంత్‌రెడ్డి మోసపూరిత మాటలు చెబుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు, రైతులు అనేక రకాల ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. మహిళలకు 2500 , ఎండిన పొలాలకు నీళ్లు, వృద్ధులకు 4000 పింఛన్, 2లక్షల రైతు రుణమాఫీ, 15వేల రైతుబంధు ఇవన్నీ సంక్షేమ పథకాలు కావాలనుకుంటే వచ్చే ఎన్నికల్లో ప్రశ్నించే గొంతుక బీఆర్ఎస్‌ను గెలిపిస్తేనే ప్రజల హక్కులకు భంగం కలుగకుండా ఉంటుందని స్పష్టం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు అన్ని విధాలా అన్యాయం చేసిందనీ, అలాంటి పార్టీకి ఓట్లు వేయవద్దని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్, జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, తునికి సాయిలు, దొంగరి శ్రీనివాస్, మల్యాల రాములు,వెంపటి గ్రామ శాఖ అధ్యక్షులు దేశబోయిన హరీష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి జెక్కి సతీష్, మాజీ సర్పంచ్ కొండగడుపుల నాగయ్య, బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు రచ్చ నవీన్, గోపగాని శ్రీనివాస్,తడకమల్ల రవికుమార్, గుడిపాటి వీరయ్య, కడారి దాసు,జాజుగల్ల అంబేద్కర్,పుల్లూరు పరుశురాములు, పూర్ణ నాయక్, కొండగడుపుల సందీప్, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం

## వరంగల్ రిటర్నింగ్ అధికారి కలెక్టర్ పి. ప్రావీణ్య




నమస్తే హైదరాబాద్ (హనుమకొండ ప్రతినిధి):ఎన్నికల సంఘం నియమ నిబంధనల మేరకు ముందస్తు ప్రణాళికలు పూర్తిచేసి మే 13వ తేదీన ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలా సర్వసన్నదం కావాలని వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో వరంగల్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ల సహాయ రిటర్నింగ్ అధికారులతో ఎన్నికలకు సంబంధించిన పలు అంశాలపై సమీక్షించి సమర్ధవంతంగా నిర్వహించుటకు కీలక ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద మౌలిక వసతులు కల్పించాలని, ఎక్కడైనా పెండింగ్ ఉంటే వెంటనే పూర్తి చేయాలన్నారు. పోలింగ్కు 72 గంటల ముందు పాటించాల్సిన జాగ్రత్తలపై అధికారులకు వివరించారు.

ఈ సమావేశంలో జిడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే, కలెక్టర్లు రాధిక గుప్తా, సంధ్యారాణి, సహాయ రిటర్నింగ్ అధికారులు రోహిత్ సింగ్, వెంకన్న, నారాయణ, వెంకటేష్, సీదమ్ దత్తు, మంగీలాల్, కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్, ఎన్నికల పర్యవేక్షకులు విశ్వ నారాయణ, తాసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ దవాఖాన బావి షెడ్డు కూల్చిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

- 60 సంవత్సరాలకు పైగా చరిత్ర గల ప్రభుత్వ దావాఖాన భావి.
- అసైన్డ్ ల్యాండ్ కు ఇంటి నిర్మాణ కోసం పర్మిషన్ ఇచ్చిన కార్యదర్శి పై చర్య లేనట్లేనా..??





నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి మే 8:తుంగతుర్తి పట్టణ కేంద్రంలో 60 సంవత్సరాలకు పైబడి వయసు ఉన్న ప్రభుత్వ దవాఖాన బావి షెడ్డును ఒక ప్రక్క మరొక ప్రక్కన బావి నిర్మాణాంచులను రాత్రికి రాత్రే ధ్వంసం చేసిన సంఘటన బుధవారం ఆలస్యంగా వెలుగు చూసింది.విశ్వసనీయ సమాచారం మేరకు..... తుంగతుర్తి పట్టణ కేంద్రానికి చెందిన ప్రభుత్వ దవాఖాన బావి ఒకప్పుడు కరువు కాటకాల్లో ఎంతోమంది కుటుంబాలకు నీళ్లు ఇచ్చిన చరిత్ర గల బావి. అటువంటి బావి పక్కన అసైన్డ్ ల్యాండ్ ఉన్నది. ఆ భూమి చేతులు మారి, మరొకరు కొనుగోలు చేశారు.50 సంవత్సరాల తర్వాత నేడు వారు ఇంటి నిర్మాణం చేయదలచి, స్థానిక కార్యదర్శి తో చేతులు కలుపుకొని, డబ్బులకు దాసోహమై వారికి పర్మిషన్ ఇచ్చినట్లు ప్రజలు విమర్శిస్తున్నారు.. దీనితో వారు మేము భూమి కొన్నప్పుడు మాకు బాట ఉన్నది. మాయమాటలు చెప్పి రాత్రికి రాత్రే దవాఖాన బావి షెడ్డును, బావి అంచును జెసిబి సహాయంతో కూల్చారు. అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూములను కాపాడి, ధ్వంసం చేసిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఒకపక్క స్థానిక కాంగ్రెస్ నాయకులు స్థానిక తాసిల్దార్ కు ఫిర్యాదు చేశారు. జరిగిన సంఘటన జిల్లా కలెక్టర్ పూర్తిస్థాయిలో విచారణ జరిపి క్రిమినల్ కేసు నమోదు చేయాలని స్థానిక ప్రజలు, ప్రభుత్వ దావకాన సిబ్బంది డిమాండ్ చేస్తున్నారు.

# రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే ధ్యేయంగా - జోరు పెంచిన బిఆర్ఎస్ పార్టీ



ఘట్కేసర్ మే 8 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపాలిటీ 13వా వార్డ బుగ్గనగర్ కాలనీ లో మాజీ మంత్రి మేడ్చల్ ఎం.ఎల్.ఏ. చామకూర మల్లారెడ్డి అదేశానుసారం మల్కాజిగిరి లోకసభ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ని బారి మెజారిటితో గెల్పించాల్సిందిగా షేక్ జాంగిర్ (కౌన్సిలర్) ఆధ్వర్యంలో ఇంటి ఇంటి ప్రచారంలో ప్రజలను కోరడం జరిగింది.జహంగీర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలలో మంచి ఆదరణ పొందిందని, కళ్యాణ లక్ష్మి, రైతుబంధు మొదలగు పథకాలను విశేష స్పందన రావడంతో ప్రజలు బిఆర్ఎస్కే పట్టం కడతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మల్లేష్, శ్రీకాంత్, ప్రశాంత్, రవి, సుజన్, శేఖర్, బి ఆర్ ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు

# పార్లమెంట్ ఎన్నికల్లో క్రైస్తవులందరి మద్దతు బిఆర్ఎస్ కె....



మేడిపల్లి (నమస్తే హైదరాబాద్) :పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు బండారి రవీందర్ ఆధ్వర్యంలో నూతన సమన్వయ కమిటీల ఏర్పాటులో భాగంగా క్రిస్టియన్ మైనారిటీ నూతన అధ్యక్షుడిగా జంగం లారెన్స్ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికల్లో క్రైస్తవులు బీఆర్ఎస్ కె మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. దేశాన్ని అత్యధిక కాలం పాలించిన కాంగ్రెస్ క్రైస్తవులకు చేసిందేమి లేదని, ఇక బీజేపీ తమను పట్టించుకోకుండా కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తున్నదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గడిచిన పదేండ్లలో ఎలాంటి ఇబ్బందులు లేవని, అన్ని వర్గాల ప్రజలతో కలిసి శాంతియుతంగా జీవించామని చెప్పారు.ఈసారి మల్కాజ్గిరి ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కి మద్దతుగా నిలిచి కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కౌడే పోచయ్య, దొంతిరి హరిశంకర్ రెడ్డి,మహిళా అధ్యక్షురాలు నిర్మల,యూత్ అధ్యక్షులు పైళ్ల ప్రభాకర్ రెడ్డి,4వ డివిజన్ అధ్యక్షులు యాసారం శ్రీను, 5వ డివిజన్ అధ్యక్షులు కిరణ్ కుమార్, బిషప్ జోసఫ్ పాలంగి,పాస్టర్ రాగిభాస్కర్,పాస్టర్ బి జోనాథన్,పాస్టర్ జనార్దన్,పాస్టర్ జి యోహన్,ఎం అబ్రహం,కె జాన్సన్,ఏ. ఇస్రాయేలు,సిస్టర్ రోజు మేరీ తదితరులు పాల్గొన్నారు.

# రాగిడి లక్ష్మారెడ్డి గెలుపుకై శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన బిఆర్ఎస్ నాయకులు



మేడ్చల్ జిల్లా ,మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): మల్కాజ్గిరి పార్లమెంట్ బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపుకోసం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 9వ డివిజన్ శ్రీ వెంకటేశ్వర స్వామీ దేవాలయంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి, అధ్యక్షులు బండారి రవీందర్, ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఇంటింటి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటువేసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజారిటీ తో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో శంకరయ్య, సత్యనారాయణ, లావణ్య, ఉమ, ఎస్.లక్ష్మి, కొటశ్వరమ్మ, నవ్య, మమత,పి.లక్ష్మి,సునీత, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు నూతనపాటి బెంజుమన్




మేడిపల్లి (నమస్తే హైదరాబాద్ ): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నూతనపాటి బెంజుమన్ ఈరోజు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో డివిజన్ అధ్యక్షులు జావీద్ ఖాన్ ఆధ్వర్యంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి, నగర అధ్యక్షులు బండారి రవీందర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన ఆట్లాడుతూ....ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందాలంటే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలకు 6 నెలలకే వారేంటి అయిపొయిందని, ప్రజలకు అబద్ధపు హామీలు ఇచ్చి ఇప్పుడు హామీలు అమలు చేయకుండా చేతులెత్తశారని ఏద్దేవా చేశారు. మైనార్టీలకు అన్ని రంగాలలో అభివృద్ధి సంక్షేమ పథకాలు అందాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకే ఓటువేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి,కౌడే పోచయ్య,బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు నిర్మల, 14వ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ అక్కల శ్రీనివాస్,ఆకుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మల్లేష్ ను గెలిపించాలని ప్రచారం



, నమస్తే హైద్రాబాద్ తిరుమలగిరి తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం బుధవారం నాడు తిరుమలగిరి మండలం వెలిశాల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్ ను ఈనెల 13న జరిగే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు ,కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు దూపటి రవీందర్ పొన్నం వెంకన్న ,మాజీ సర్పంచ్ ఆకుల వీరయ్య ,మౌలానా నాగరాజు స్టాలిన్ సందీప్ గణేష్ తదితరులు పాల్గొన్నారు

### పీర్జాదిగూడ 2వ డివిజన్లో "సుభాష్ నాయక్"ప్రచారం

# లక్ష ఓట్ల మెజార్టీతో "సునీత మహేందర్ రెడ్డి"ని గెలిపిస్తాం




మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ రెండవ డివిజన్లో స్థానిక కార్పొరేటర్ కేతావత్ సుభాష్ నాయక్ ఆధ్వర్యంలో మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా గడప గడపకి కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు హస్తం గుర్తుకు ఓటేయాలని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సుభాష్ నాయక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ అమలు చేస్తున్న అభయహస్తం ఆరు గ్యారెంటీ గ్యారెంటీలకు ప్రజల నుండి అపూర్వ స్పందన లభిస్తుందని, ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీకి మహిళలు బ్రహ్మరథం పడుతున్నారని, మల్కాజ్గిరి మహిళా ఎంపీ అభ్యర్థిగా సునీత మహేందర్ రెడ్డి రికార్డు మెజార్టీతో అఖండ విజయం సాధించి కాంగ్రెస్ జెండా ఎగరేస్తారని,అందుకు ప్రతి కార్యకర్త నిరంతరం శ్రమిస్తున్నారని వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో ధరణి కాలనీ అధ్యక్షుడు ప్రకాష్, కాంగ్రెస్ నాయకులు నరసింహారెడ్డి,శ్రీనివాస్ నాయక్,శివుడు,కళావతి,పరమేశ్వరి, అనిత,డి.లక్ష్మీ, సౌజన్య, ఏ.లక్ష్మి, మహతి,సునీత,రాజేశ్వరి,ఉష, డివిజన్ నాయకులు కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు దుక్కిటెద్దు మృతి



నమస్తే హైదరాబాద్ (పాలకుర్తి ప్రతినిధి):పాలకుర్తి మండలంలోని కిస్టాపురం తండాకు చెందిన బోడ దేవా దుక్కి టెద్దు పిడుగుపాటుకు మృతి చెందింది. మంగళవారం సాయంత్రం బలమైన ఈదురు గాలులు ఉరుములు మెరుపులతో కూడిన వర్షానికి ఒక్కసారిగా పిడుగు పడడంతో ఎద్దు మృతి చెందిందని దేవా బోరున విలపించారు. ఎద్దు విలువ రూ 8వేలు ఉ ంటుందని, ప్రభుత్వం ఆదుకోవాలని రైతు కోరారు.

# అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి.



నమస్తే హైద్రాబాద్, సూర్యాపేట రాష్ట్రంలో కురిసిన అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ విక్రమ్ భవన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కురిసిన అకాల వర్షాల వల్ల అనేక మంది రైతులు నష్టపోయారని,దీనికి కారణం ఐకెపి సెంటర్లో ఉన్న వడ్లను సకాలంలో కాంటాలు వేసి ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యమేనని అన్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల అనేక చోట్ల ఐకెపి లో ఉన్న వడ్లు తడిచి రైతులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు.అదేవిధంగా మరికొన్ని చోట్ల కోతకోయని పొలాలు కూడా ఈ వర్షం వల్ల నష్టం జరిగిందని అన్నారు.అందుకే ప్రభుత్వం స్పందించి ఎలాంటి షరతులు లేకుండా తడిచిన వడ్లను కొనుగోలు చేసి మార్కెట్ రేటును బేషరతుగా ఇవ్వాలని అన్నారు.అదేవిధంగా పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 30వేల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాబోయే రోజుల్లో అకాల వర్షాలు పడే అవకాశం ఉంది కాబట్టి ఐకెపి సెంటర్లో ఉన్న వడ్లను యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న, పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, ఐఎఫ్టియు జిల్లా మాజీ కార్యదర్శి రాంజీ, జిల్లా నాయకులు లింగయ్య, సయ్యద్,పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షులు చంద్రకళ, ఉపాధ్యక్షులు సూరం రేణుక తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారంలో జోరు పెంచిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



ఘట్కేసర్ మే 8 (నమస్తే హైదరాబాద్)మేడ్చల్ జిల్లా, మల్కాజ్ గిరి పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ 7 వ వార్డులో గడపగడపకుప్రతి ఇంటింటికీ తిరిగి ప్రతి ఒక్కరినీ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ఘట్కేసర్ మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ కోరారు. పావని జంగయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఘట్కేసర్ మున్సిపాలిటీలోని ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో మాట ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మాజీ సర్పంచ్ బి బ్లాక్ జైనింగ్ కమిటీ సభ్యులు అబ్బసాని యాదగిరి యాదవ్స్థానిక కౌన్సిలర్ సల్లూరి నాగజ్యోతి నర్సింగ్ రావు సీనియర్ కాంగ్రెస్ నాయకులు బెస్త నర్సింగ్ రావు ,మహమూద్, మాజీ వార్డ్ మెంబర్ మీసాల సుధాకర్ రావు, సురేష్, అక్బర్, ప్రసాద్, నరేందర్, అబూ, తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పీర్జాదిగూడ 7వ డివిజన్ కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు




మేడ్చల్ జిల్లా,మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 7వ డివిజన్ లో అధ్యక్షులు తుంగతుర్తి రవి అధ్యక్షతన,కార్పొరేటర్ చంద్రకళ చంద్రారెడ్డి, డివిజన్ ఇంచార్జ్ మోహన్ కుమార్ ఆధ్వర్యంలో, భారీ చేరికలు టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ వజ్రెష్ యాదవ్, మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుదీర్ రెడ్డి సమక్షంలో భారీగా ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరటం జరిగింది.తుంగతుర్తి రవి మాట్లాడుతూ అభివృద్ధి జరగాలి అంటే కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అని ఈరోజు భారీగా ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ లో చేరారని స్థానికంగా ఉన్న సమస్యల గురించి మాట్లాడి,పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి గారిని గెలిపించినట్లయితే త్వరగా పీర్జాదిగూడ లో ఉన్న (ఎస్ ఎన్ డి పి పనులు, రోడ్లు,ఉప్పల్ కారిడర్ )సమస్యలు అన్ని తీరుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూ డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ కమిటీ సభ్యులు, ప్రధాన కార్యదర్శి పన్నాల శ్రీనివాస్ రెడ్డి,కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు బడిగా రాందాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ,యూత్ కాంగ్రెస్ నాయకులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# వడ్డే ఎల్లయ్య మృతదేహం లభ్యం... ఎల్లయ్య హత్య విషాదం



నమస్తే హైదరాబాద్ (సూర్యాపేట )సూర్యాపేట జిల్లాలో సంచలనం సృష్టించిన సూర్యాపేట రూరల్ మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ మావోయిస్టు వడ్డే ఎల్లయ్య మృతదేహం జగ్గయ్య పేటలో లభ్యమైంది. పథకం ప్రకారం ఎల్లయ్యను హత్య చేసిన అనంతరం జగ్గయ్యపేట మండలం బండి పాలెం గ్రామ శివారులో దగ్గర మృతదేహాన్ని నిందితులు కాల్చే ప్రయత్నం చేసినట్లు సమాచారం. మంటలు పెద్దగా వ్యాపించడంతో భయపడి ఆ మంటలను చల్లార్చి అక్కడే గుంత తీసి తవ్వి పెట్టినట్లు తెలుస్తుంది. ప్రస్తుతం జగ్గయ్యపేట తాహసిల్దార్ సమక్షంలో పోస్టుమార్టం నిర్వహిస్తున్నారు. నేరస్తులు నేరం తప్పించుకునేందుకు ఎల్లయ్య ను హత్య చేసిన అనంతరం చేపల లారీలో విశాఖపట్నం తరలించి సముద్రంలో పడేసినట్లు గతం లో చెప్పిన విషయం తెలిసిందే.

**లవర్స్ మధ్య పంచాయితీ చేయడానికి వెళ్లి..**

హైదరాబాద్‌కు చెందిన ఓ మహిళ, కృష్ణా జిల్లా జగ్గయ్యపేటకు చెందిన వ్యక్తి ప్రేమించుకున్నారు. ఈ క్రమంలో సదరు మహిళ అతడికి రూ.20 లక్షలు ఇచ్చింది. డబ్బులు తీసుకున్న తర్వాత ప్రియుడు ముఖం చాటేయడంతో ఇద్దరి మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఇదే విషయం సూర్యాపేట మండలం యర్కారం గ్రామానికి చెందిన మాజీ నక్సలైట్, సూర్యాపేట బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వడ్డే యల్లయ్య వద్దకు వచ్చింది. అప్పటికే సెటిల్ మెంట్లు చేసే అలవాటు ఉన్న యల్లయ్య పంచాయితీని సెట్ చేస్తానని చెప్పాడు. దీంతో యలయ్యకు రూ.5 లక్షలు ఇచ్చేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారు ఇందులో భాగంగా ఏప్రిల్ 18న సదరు మహిళతో కలిసి యల్లయ్య సూర్యాపేటకు చెందిన ఓ వ్యాపారి కారు తీసుకోని జగ్గయ్యపేటకు వెళ్లాడు. ఆ తర్వాత కనిపించకుండా పోయాడు. దీంతో వడ్డే యల్లయ్య భార్య యల్లమ్మ సూర్యాపేట, జగ్గయ్యపేట పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేసింది. నాటి నుంచి ఆయన ఆచూకీ కోసం ఏపీ, తెలంగాణ పోలీసులు సెర్చింగ్ చేస్తున్నారు.

**అంతా పథకం ప్రకారమే చేశారా..?**

యల్లయ్య మిస్సింగ్ వెనక పెద్ద పథకమే ఉన్నట్లు తెలుస్తోంది. ఎక్కడో హైదరాబాద్‌లో ఉండే మహిళ సూర్యాపేటలో ఉన్న యల్లయ్యను వెతుక్కుంటూ వచ్చి సెటిల్ మెంట్ చేయాలని కోరడం.. జగ్గయ్యపేటలో వ్యక్తి డబ్బులు ఇస్తా.. ఒక్కడివే రావాలి అని కోరడం వెనక పెద్ద స్కెచ్ ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. యల్లయ్యను హత్య చేయడానికే ఓ ఫేక్ పంచాయితీని క్రియేట్ చేసి ప్రత్యర్థులు 'కథ' నడిపించినట్లు భానుపురిలో గుప్పుమంటుంది.. ఏది ఏమైనా ఒకనాడు తనకు ఎదురు లేకుండా జీవించిన ఎల్లయ్య నేడు లవర్స్ పంచాయితీలో బలి కావడం ఎల్లన్న హత్య విషాదంగా మారింది

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9347445050,RNI APTEL/2012/45237..